మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :21 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 17-06-2024 పేజీలు :4 వెల : 2రూ





నమస్తే హైదరాబాద్ : కూరగాయలు సామాన్యుడు కొనేపరిస్థితి లేదు. ఏ కూరగాయ అయినా కిలో రూ.60 వరకు ఉంది. సూర్యాపేట మార్కెట్ ధర కంటే వీధి వ్యాపారులు రూ.10 నుంచి రూ.15 వరకు అదనంగా విక్రయిస్తున్నారు. టమాట మార్కెట్‌లో రూ.55 ఉండగా, తాజా పేరుతో రూ.65 వరకు విక్రయిస్తున్నారు. వీధివ్యాపారులు రూ.70కి పైగా విక్రయిస్తున్నారు. పేట వ్యవసాయ మార్కెట్‌లో కిలో పచ్చి మిర్చి రూ.110 నుంచి రూ.120 వరకు ఉంది. గత నెలరోజుల క్రితం వరకు పచ్చిమిర్చి కిలో రూ.70 ఉండగా, వారం రోజుల వ్యవధిలో రూ.110 నుంచి రూ.120వరకు ధర పలుకుతోంది. జిల్లాలో మిర్చిసాగు, టమాటా ప్రస్తుతం అంతగా లేకపోవడంతో మార్కెట్ వ్యాపారస్థులు ఏపీ రాష్ట్రం తిరుపతి, చిత్తూరు జిల్లాల నుంచి టమాట దిగుమతి చేసుకుంటున్నారు. వానాకాలంతో పోల్చితే యాసంగిలో కూరగాయల సాగు తగ్గింది. నీటి లభ్యత మేరకు కూరగాయల సాగు ఉంటుంది. ఫలితంగా యాసంగిలో నాలుగో వంతు కూరగాయలు మాత్రమే సాగయ్యాయి. దీంతో దిగుబడి తగ్గి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోదాడలో పచ్చిమిర్చి కిలో జనవరిలో రూ.65 ఉంటే ప్రస్తుతం రూ.150 వరకు ఉంది. చిక్కుడు, గోకర, ఆలుగడ్డ, క్యారెట్, దొండ, టమాట, బెండ, వంకాయ ధర జనవరిలో రూ.45 ఉంటే, ప్రస్తుతం రూ.65కి పైమాటే. రూ.10 ఇస్తే పచ్చిమిర్చి ఐదు కాయలు ఇచ్చే పరిస్థితి ఉందని మధ్యతరగతి మహిళలు వాపోతున్నారు. జిల్లాలో కూరగాయల సాగును ఎక్కువగా చివ్వెంల మండలంతో పాటు మద్దిరాల మండలంలోని కొన్ని తండాలు, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో చేస్తున్నారు. గత నెల విపరీతమైన ఎండలు కాయడంతో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయి. బోరుబావి సౌకర్యం ఉన్న రైతుల మాత్రమే అక్కడక్కడ కూరగాయలు సాగు చేశారు. జిల్లాకు అవసరమైన కూరగాయల ఉత్పత్తి జరగకపోవడంతో ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో కూరగాయల తోటలకు రోజుకు రెండుసార్లు నీళ్లు పెట్టినా సరిపోవడం లేదు. దీంతో రైతులు కూరగాయల సాగును తగ్గించారు. మిర్యాలగూడలో మొన్నటి వరకు ఉల్లి ధర రూ.100 ఉండగా, నిన్నటి వరకు పచ్చిమిర్చి ధర రూ.120 దాటగా నేడు, బీర, కాకార, దోసకాయలు ధరలు శతకం కొట్టాయి. జూన్ ఒకటి నుంచి నైరుతి ప్రభావంతో పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవడంతో కాయగూరలు, ఆకు కూరల తోటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గి ధరలు పెరిగాయి. దీంతో కూరగాయల ధరలు పెరిగాయి. కిలో రూ.60కి అమ్మిన పచ్చి మిర్చి ధర ఏకంగా మే నెలలో రూ.120కి చేరింది. భారీ గాలి వానలకు తీగ జాతి తోటలు దెబ్బతినడంతో బీరకాయ, కాకర, దోస, దొండకాయ ధర అమాంతం పెరిగాయి. మిర్యాలగూడ మార్కెట్‌లో గత వారంలో కాకరకాయ రూ.60కి విక్రయించగా, ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100కు చేరింది. నాటు దోసయకాయలు రూ.50 నుంచి రూ.100కి పెరిగింది. రూ.20 నుంచి రూ.30 విక్రయించిన కిలో టమాటా ప్రస్తుతం రూ.60కి పెరిగింది. మే నెలలో కిలో రూ.25 ఉన్న ఉల్లిపాయల ధర డబుల్ అయింది. ప్రస్తుతం ఉల్లి ధర రూ.50కి చేరింది. రూ.30 ఉన్న బెండకాయ రూ.40కి పెరిగింది. రూ.20కి విక్రయించిన వంకాయ ధర రూ.40కి పెరిగింది. భువనగిరి జిల్లా కేంద్రంలో రైతు బజారులో మొత్తం 128 స్టాల్స్ ద్వారా కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయి. సుమారు 18 క్వింటాళ్ల వివిధ రకాల కూరగాయలు రైతు బజారులో ప్రతి రోజూ విక్రయిస్తున్నారు. రైతు బజారులో సుమారు 2వేల మంది పైచిలుకు వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేస్తుంటారు. రైతు బజారులో బీన్స్ రూ.100, పచ్చిమిర్చి సన్నది కిలో రూ.70, లావు మిర్చి రూ.66, టమాట రూ.54 ధర పలుకుతున్నాయి.

# గుండె కుడి వైపు ఉందని భార్యను వదిలేసిన భర్త..




నమస్తే హైదరాబాద్ : ఖమ్మంలో ఓ యువతి భర్త కోసం ఆరేళ్లుగా పోరాటం చేస్తోంది. ఆమెకు గుండె కుడి వైపు ఉందనే నెపంతో పెళ్లయిన 15 రోజులకే వదిలేశాడు ఆ భర్త. యువకుడు తండ్రి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తుండటంతో తనకు న్యాయం జరగడం లేదంటూ యువతి ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన భర్తను చూపించాలంటూ వెళ్లిన ప్రతిసారీ తనపై అత్తామామలు విచక్షణారహితంగా దాడి చేశారని, తమకు న్యాయం చేయాలంటూ యువతి వేడుకుంటోంది.ఖమ్మం నగరానికి చెందిన వెంకటేశ్వర్లు విజయలక్ష్మి దంపతుల కుమార్తె గంగాభవానిని బోనకల్లులో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసే వెంకటేశ్వర్లు కుమారుడు భాస్కరాచారికి ఇచ్చి 2018 లో వివాహం జరిపించారు, పెళ్లయిన 15 రోజులకే అదనపు కట్నం కోసం గంగాభవానిపై వేధింపులు మొదలుపెట్టారు భర్త కుటుంబం. అంతేకాదు గంగాభవానికి గుండె కుడివైపు ఉందని ఆ విషయం తనకు చెప్పకుండా పెళ్లి చేశారంటూ ఆమెను పుట్టింటికి పంపించేశారు. దీంతో 2019లో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ లో గంగాభవాని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు పోలీసులు. కేసు విచారించిన న్యాయస్థానం తీర్పు వెలువడే వరకు ప్రతి నెల 15 వేల రూపాయలు మనో వర్తి చెల్లించాలని ఆదేశించింది. ఎన్ని రోజులైనా భాస్కరాచారి స్పందించకపోవడంతో బాధితురాలు గంగాభవాని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా గంగభవానికి అనుకూలంగా ప్రతి నెల పదివేల రూపాయలు మనోవర్తి చెల్లించాలని ఆదేశించింది. అయినా భాస్కరాచారి కుటుంబం పట్టించుకోలేదు, 2022లో ఖమ్మం కోర్టులో రాజీ కుదుర్చుకుని 13 లక్షల రూపాయల ఇస్తామని పెద్ద మనుషుల ముందు అంగీకరించిన భాస్కరాచారి కుటుంబం, తర్వాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మనోవర్తి డబ్బులు అడిగేందుకు భర్త జాడ తెలుసుకునేందుకు తన తల్లితో కలిసి గంగాభవాని బోనకల్లులోనే అత్తమామల ఇంటికి వెళ్లగా గంగాభవానిపై అత్తమామలు వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన గంగాభవాని కి ఖమ్మంలోనే ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు తల్లిదండ్రులు.

# వరంగల్ లో హ్యాట్రిక్ పోస్టింగ్స్ ఐఏఎస్



నమస్తే హైదరాబాద్ : వరంగల్ లో ఆ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక చరిత్ర నమోదు చేసుకుంది.. వరుసగా ఒకే నగరంలో మూడు పోస్టింగ్స్ సొంతం చేసుకొని ఆ జిల్లాలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుంది.. తాజా బదిలీల్లో హనుమకొండ కలెక్టర్ గా నియామకమై ప్రశంసలు మూటకట్టుకుంటుంది. 2016 బ్యాచ్ కు చెందిన %×ూూ% అధికారిని పీ.ప్రావీణ్య%ౌ% 2021 సెప్టెంబర్ 03వ తేదీన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.. 18 నెలల పాటు %+ఔవీజ% కమీషనర్ గా బాధ్యతలు నిర్వహించిన ప్రావీణ్య స్మార్ట్ సిటీ అభివృద్ధి లో తన మార్క్ నిరూపించారు. 2023 మార్చి 13వ తేదిన వరంగల్ కలెక్టర్ గా నియమకమయ్యారు.. యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ గా వరంగల్ లో తన మార్కు నిరూపించుకున్న ప్రావీణ్య తాజాగా హనుమకొండ కలెక్టర్ గా నియామకమయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ లను బదిలీలు చేయగా వారిలో వరంగల్ కలెక్టర్ ప్రావిణ్యను హనుమకొండ కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వరంగల్ లో వరుసగా మూడు పోస్టింగ్స్ నిర్వహించిన ఏకైక ఐఏఎస్ అధికారినిగా ప్రావీణ్య ప్రత్యేక రికార్డ్స్ సొంతం చేసుకుంది.. హ్యాట్రిక్ పోస్టింగ్స్ తో వరంగల్ లో సరికొత్త రికార్డ్ స్వంతం చేసుకున్న %×ూూ% అధికారిని ప్రావీణ్యకు పలువురు అభినందనలు తెలిపారు. కరోనా సమయంలో తన ప్రత్యేకతను చాటుకున్న ప్రావీణ్య.. గత ఏడాది వరంగల్ నగరం వరదల్లో చిక్కుకొని కకావికలం అవుతున్న సమయంలో ప్రభుత్వ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రాణనష్టం జరగకుండా నివారించ గలిగారు.. వరద ముప్పు నుండి వరంగల్లు ను ఘట్టెక్కించడంలో ఆమె చూపిన చొరవ పట్ల జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధినిధులు కూడా అభినందించారు.. హ్యాట్రిక్ పోస్టింగ్స్ తన పనితీరుకు నిదర్శనమని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్ ప్రావిణ్యను ప్రశంశించారు..

# 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్‌కి ఆ అవకాశం..



నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ: గడిచిన 10 ఏళ్లలో ఎన్డీఏ కూటమికి తిరుగులేని మెజారిటీ ఉండటంతో లోక్ సభలో ప్రతిపక్షాల బలం నామమాత్రంగానే ఉండింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్2014, 2019 ఎన్నికల్లో చతికిలపడి దిగువసభలో ప్రతిపక్ష నాయకుడి పాత్రకు దూరమైంది. ఈ మధ్యే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీ 10 శాతం కంటే ఎక్కువగా లోక్ సభ సభ్యులను గెలిపించుకుంది. దీంతో 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీకి లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు ఉండనున్నాడు. 2014 నుంచి ఈ పదవి ఖాళీగా ఉండగా, ఈసారి కాంగ్రెస్‌కు సరిపడా సీట్లు వచ్చాయి. గత పదేళ్లలో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య మొత్తం లోక్‌సభ సభ్యులలో 10 శాతం కంటే తక్కువగా ఉండింది. ప్రతిపక్ష స్థానం ఖాళీ కావడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా దేశంలో ఎనిమిది సార్లు ఇలాగే జరిగింది.మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రతిపక్షాలకు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం రాలేదు. మొదటి, రెండు, మూడో లోక్‌సభలో ఈ పదవి ఖాళీగా ఉండేది. నాలుగో లోక్‌సభలో తొలిసారిగా రామ్ సుభాగ్ ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఐదు, ఏడు, ఎనిమిదో లోక్‌సభలో కూడా ఈ పదవి ఖాళీగా ఉంది. 2014 -16వ లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2019లో జరిగిన 17వ లోక్‌సభలోనూ ప్రతిపక్షాలు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకోలేకపోయాయి. 18వ లోక్‌సభలో తొలిసారిగా నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష నేతను నియమించే అవకాశం విపక్షాలకు దక్కింది. లోక్‌సభలో మొత్తం ఎనిమిది సార్లు ప్రతిపక్ష నాయకుడి పదవి ఖాళీగా ఉంది.

# భవిష్యత్ బాగుండాలంటే.. ప్రకృతిని కాపాడుకోవాలి - దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్పల్లి( నమస్తే హైదరాబాద్): అంబర్ చెరువు వాకర్స్ అసోసియేషన్ మరియు షూట్ టు ఫైన్ ప్రొడక్షన్ వారి అద్వర్యంలో అంబర్ చెరువు పరిసరాలను సుందరికారణ పరచడంలో భాగంగా 124 డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ రామాలయం వెనుక చెరువు కట్టమీద చెత్తను శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అసోసియేషన్ సభ్యులతో కలసి మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా షూట్ టు ఫైన్ ప్రొడక్షన్ వారు ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ సహకారంతో 'మనం మారిపోదాం' అనే ఎకో ఫ్రెండ్లీ సాంగ్ ను చిత్రీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. అంబర్ చెరువు పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి పచ్చని వనంలా చెరువును సుందరికరించడానికి స్వచ్ఛందంగా విచ్చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు, ప్రొడక్షన్ వారికి మరియు శివమ్మ కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియచేసారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటు, చెట్లునాటి పచ్చదనం పెంపొందెలా ప్రజల్లో చైతన్యం కల్పించడానికి సాంగ్ చిత్రీకరిస్తున్న బృందాన్ని అభినందించారు. మన భావితరాల బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాయితి నరసింహులు, సిద్దయ్య, జక్కుల నరసింహ, గిరి, గోపి, మాస్టర్ వన్నెస్, సతీష్, రామచందర్, నవీన్, మాధవ్, వాసు, జి.కృష్ణ, సాంబశివరావు, అశోక్, శ్రీదేవి, విజయ్, ధర్మారెడ్డి, వేణుగోపాల్, సుబ్బారావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 1980,1981 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ధర్మసాగర్ ( ధర్మసాగర్ నమస్తే హైదరాబద్)1980,1981. టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మడికొండ మా ఫంక్షన్ హాల్ లో విద్యను బోధించిన అధ్యాపకుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెంగళ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి సుమారుగా విద్యార్థు నీ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు అధ్యాపకులు వెంకటేశ్వర్లు , నాగభూషణం , జోగా రెడ్డి , ఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్, ఉమా మహేశ్వరం, కొమురయ్య , బొందయ్య , పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్ ఎల్లయ్య , మాట్లాడుతూ 44 సంవత్సరముల విద్యార్థులు ఈరోజు మా స్థాయికి వచ్చి ఉన్నారు అయినప్పటికిని మీకెంతో ఓపికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని విద్యార్థులను కొనియాడారు ఈరోజు చూసినట్లయితే మాతోపాటు ఎన్నెన్నో ఉద్యోగ రీత్యా మీరు అనుభవిస్తున్నారు. మీరు సుమారుగా 58, 60 సంవత్సరముల వాళ్ళు ఉన్నారు మీరు మా అంతటి వాళ్లు అయ్యారు . మమ్ములను పిలిచి ఇంత ఘన సత్కార్యం చేయడం




సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి రోజులు మరెన్నో రావాలని నేను ఆశిస్తున్నాను, అలాగే నాగభూషణం సార్ మాట్లాడుతూ మీరు మొదటగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి పెద్దలు చెప్పేవారు ఆరోగ్యమే మహా భాగ్యమని దానిని మించినది ఆస్తి ఇంకొకటి లేదు కాబట్టి మీరు ఒక స్టేజికి వచ్చారు ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని హిత బోధ చేశారు. విద్యార్థులు విద్యార్థి దర్శను గుర్తు చేసుకుని అర్థవంతంగా పాట ల ద్వారా వారి ఉద్దేశాన్ని తెలియజేశారు .అనంతరం మెమోంటో లు అధ్యాపకులచే పూర్వ విద్యార్థులు అందుకోవడం జరిగింది. తదనంతరం గ్రూప్ ఫోటోతో మీటింగ్ పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు.

# "బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికారం సాధించినపుడే బడుగు బలహీన వర్గాలకు స్వతంత్రం వచ్చినట్టు




ఘట్కేసర్ జూన్ 16 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, అంబేద్కర్ కూడలి వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 166వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యఅతిథిగా బోనకుర్తి అర్జున్ (మాజీ ఉప సర్పంచ్, ఘనాపూర్(గ్రా), ఘట్కేసర్ (మం) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బోనకుర్తి అర్జున్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికారం వచ్చినపుడే బడుగు బలహీన వర్గాలకు స్వతంత్రం వాచినట్టు అని తెలియజేశారు. ఓట్లు వేసే యంత్రాలుగా కాకుండా, రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలి అని పిలుపునిచ్చారు. డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ గారి స్ఫూర్తిని ఈ విధంగానే ప్రజలలోకి తీసుకెళ్ళాలి కోరుకుంటు ఈ కార్యక్రమం విచ్చేసిన ప్రతి ఒకరికి జై భీంలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మేకల దాసు(అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం), వీ.మహేశ్వర్ గౌడ్, ఎం.కృష్ణ గౌడ్, బండారి రాందాస్(అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంగం, ఈడబ్ల్యూఎస్ కాలనీ), కె.సత్యం, గంగారాం అంజయ్య, కే.మహిపాల్, ఈ.జగదీష్, ఎస్.కృష్ణంరాజు, బి.గణేష్ గౌడ్, సి.ఉపేందర్, ఈ.విష్ణు, డీ.భరత్, సి.ఉపేందర్, జె.సాయిచరణ్ తేజ్, బి.వివేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 62వ పూలమాల కార్యక్రమం



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిత్య పూలమాల కార్యక్రమం 62వ వారం ముఖ్య అతిథిగా అబ్బ గోని సుదర్శన్ గౌడ్, కుమారుడు చిన్న నాగరాజుగౌడ్, మనమల్లు వరుణ్ గౌడ్, తరుణ్ గౌడ్ చేతుల మీదుగా ఈ యొక్క కార్యక్రమం జరిగినది.చిన్న నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు గౌడ్ కి పూలమాల వేసినందుకు నాకు ఎంతో సంతోషకరంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని దీనికి నా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అని అన్నారు. ఈ కార్యక్రమం 100 వారం ఘనంగా చేద్దామని కోరుకొన్నాడు దీనికి గౌడ సంఘం పెద్దలు మిత్రులు యువజన నాయకులు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం, అబ్బ గోని ఫ్యామిలీ కార్యక్రమానికి విచ్చేసి ఘనవిజయం చేశారు.

# విద్యుత్ షాక్ తో మేకలు గొర్రెలు మృతి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో మొటికె నర్సయ్య తండ్రి మల్లయ్య మేకలు మేపుతున్న తరుణంలో నాలుగు జీవాలు 100 కేవిఎ ట్రాన్సఫార్మర్ మేసే క్రమంలో షాక్ రావడం వలన గొర్రెలు , మేకలు నాలుగు మృతి చెందాయి. వాటిని చూసి కుటుంబ సభ్యులు దుఃఖిస్తున్నారు. మేకలు దాదాపు 60వేల విలువగల జీవాలు మృతి చెందాయని మొటికె నర్సయ్య అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే



నమస్తే హైద్రాబాద్,తిరుమలగిరి నియోజకవర్గం లోని తిరుమలగిరి ,నాగారం శాలిగౌరారం ,మండల కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ముందుగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం సంకేపల్లి ఈషారెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవ నాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల కోసం వారి సౌకర్యం కోసం దాతలు ముందుకు వచ్చి తమ వంతు గా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా సంకేపల్లి ఈశారెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగారం మండల కేంద్రానికి చెందిన డప్పు సుధాకర్ ఇటీవల కాలంలో మృతిచెందగా ఆదివారం జరిగిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సుధాకర్ కుటుంబానికి 50 వేల రూపాయలఆర్థిక సహాయం అందజేశారు అనంతరం శాలి గౌరారం మండల కేంద్రంలో చెరువు నుండి రైతుల పొలాలకు నీటిని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ డైరెక్టర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీలాల్ ,మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కందుకూరు లక్ష్మయ్య, ఎచ్ ఎం, దామెర శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్లకొండ వినయ్



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని నిర్మల గ్రామానికి చెందిన పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి వడ్లకొండ వినయ్ ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫా%శీ% హౌస్ లో తెలంగాణ ఉద్యమ నేత భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించిన వడ్లకొండ వినయ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ నేతను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలవడం చాలా సంతోషకరమని అన్నారు.

# గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా “నీలారపు ఐలయ్య యాదవ్” విజయం

## నూతన అధ్యక్షుడిని సన్మానించిన తుంగతుర్తి రవి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షుడిగా నీలారపు అయిలయ్య యాదవ్ ఘనవిజయం సాధించాడు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి గణేష్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నీలారపు ఐలయ్య యాదవును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తనను గెలిపించిన కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామని,కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీవాసులు,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శేఖర్ ను తల్లితండ్రులకు అప్పగించిన పోలీస్ సిబ్బంది .



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన నక్కర బోయిన శేఖర్ తల్లితండ్రులు కోపం చేయడంతో ఇంట్లో నుండి వెళ్లి వెళ్లిపోయాడు. ఫోన్ లేకపోవడంతో తల్లి తండ్రులు వెంటనే భయంతో ఆదివారం మండల ఎస్సై చెన్నకేశవులకు చెప్పడంతో వెంటనే స్పందించి లొకేషన్ పెట్టి సిబ్బందితో వెతికి తల్లితండ్రులకు అప్పగించారు కానిస్టేబుల్ యాకూబ్ ,శ్యాంసుందర్, సిబ్బందిని అభినందించిన తల్లితండ్రులు

# 30లోగా గనులు వేలం వేయండి..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలోని ఖనిజ గనులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ నెల 30వ తేదీలోపు ఖనిజ గనులకు వేలం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ సూచించింది. గడిచిన తొమ్మిదేళ్లలో ఒక్క మినరల్ బ్లాక్‌కు కూడా తెలంగాణ ప్రభుత్వం వేలం నిర్వహించని విషయాన్ని గుర్తుచేస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నెలాఖరులోగా కనీసం ఆరు బ్లాకులకైనా వేలం నిర్వహించాలని, లేదంటే తామే ఆ ప్రక్రియను పూర్తిచేయాల్సి వస్తుందని తెలిపింది. శనివారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణలోని గనులపై చర్చించినట్టు తెలిసింది. సుదీర్ఘ కాలంగా తెలంగాణలోని మైనింగ్ బ్లాక్‌లను వేలం వేయకపోవడం, దీనికి సంబంధించిన కారణాలు, అడ్డంకులు, గత ప్రభుత్వాల తీరు తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసినా స్పందించలేదని అధికారులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా గనుల వేలంపై రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి కేంద్రం లేఖ రాసినట్లు సమాచారం. తెలంగాణలోని మొత్తం 11 బ్లాకుల జియలాజికల్ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపినట్టు తెలిసింది. ఇందులో ఐదు ఇనుప ఖనిజం బ్లాక్‌లు, ఐదు సున్నపురాయి బ్లాక్‌లు, ఒక మాంగనీస్ బ్లాక్ ఉన్నాయి. ఈ 11 బ్లాకుల్లో కనీసం ఆరు బ్లాకులను ఈ నెల చివరి నాటికి వేలం వేయాలని కేంద్ర ప్రభుత్వం తన లేఖలో పేర్కొన్నట్టు సమాచారం. అయితే, ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ వేలం ప్రక్రియను తామే నిర్వహిస్తామని కేంద్రం స్పష్టం చేసినట్టు తెలిసింది. మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ 2015లో ప్రారంభమైంది. అయితే 2021లో నిబంధనలను సవరించారు. వీటి ప్రకారం గనులను నిర్దిష్ట గడువులోగా వేలం వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే, ఆ బ్లాకులను విక్రయించే అధికారం కేంద్రానికి సంక్రమిస్తుంది.

# అరుణాచలం, సింహాచలం తరహాలో యాదాద్రిలో గిరి ప్రదక్షిణ..



నమస్తే హైదరాబాద్ : గుడికి వెళ్లిన వారు ముందుగా గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి ఆలయంలోపలికి వెళ్లడం ఆనవాయితీ. తాము దర్శించే దేవస్థానం ఉన్న క్షేత్రానికంతటికీ ప్రదక్షిణ చేయటం సంప్రదాయం. గిరి ప్రదక్షిణ అనగానే మనకు గుర్తుకువచ్చేది 14 కిలోమీటర్ల అరుణాచల గిరిప్రదక్షిణ. మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని భక్తులు గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ యాదాద్రి గిరి ప్రదక్షణకు కూడా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. యాదగిరిగుట్ట కొండపై జ్వాలా నారసింహుడు, గండభేరుండ నారసింహుడు, యోగ నారసింహుడు, ఉగ్ర నరసింహుడు, లక్ష్మీ నరసింహుడు స్వయంభువులుగా వెలసిన పంచ నారసింహక్షేత్రంగా ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఏళ్లుగా స్థానిక భక్తులు మాత్రమే గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతోంది. అయితే 2016లో కోట్లాది రూపాయలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈ దివ్యక్షేత్రాన్ని దేశంలోని ఇతర దివ్యక్షేత్రాల్లోని మరే ఆలయానికీ తీసిపోని రీతిలో వివిధ శిల్పకళా శైలుల వైభవం ఒకేచోట భక్తులకు కనువిందు చేసేలా అత్యంత అపురూపంగా పునర్నిర్మించారు. ఆలయ పూనర్ నిర్మాణంతో గిరి ప్రదక్షణ చేసేందుకు భక్తులకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే యాదగిరిగుట్టలో ఉన్న పాత ఆచారాలను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో బాగానే కొండపై స్వామివారి సన్నిధిలో భక్తులకు బస చేసే అవకాశం, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం, కొండపైకి ఆటోలను అనుమతించడం వంటి అంశాలను పునరుద్ధరించింది.

**అరుణాచలం, సింహాచలం తరహాలో గిరి ప్రదక్షిణ..**

యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామివారికి ఇప్పటివరకు స్థానిక భక్తులే గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ఇక నుంచి అరుణాచలం, సింహాచలం తరహాలో భక్తులందరికీ గిరి ప్రదక్షిణ అవకాశాన్ని కల్పించాలని యాదగిరిగుట్ట అధికారులు సంకల్పించారు. స్వామి వారి ఆలయం చుట్టూ రెండున్నర కిలోమీటర్ల మేరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అరుణాచలంతోపాటు తెలుగు రాష్ట్రంలోని సింహాచలం, శ్రీకాళహస్తి, ఇంద్రకీలాద్రి క్షేత్రాల్లో గిరిప్రదక్షిణలు కొనసాగుతున్నాయి.

**ఈనెల 18న ఉదయం 5.30 గంటలకు ప్రారంభం..**

గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా పాపాలు నశించి మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కూడా గిరిప్రదక్షణ పెద్ద ఎత్తున చేపట్టేలా అధికారులు సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18వ తేదీన స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకుని ఉదయం 5.30గంటలకు స్వామివారి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టనున్నారు. సుమారు ఐదు వేల మందితో ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులకు ఉచితంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈవో భాస్కరరావు చెబుతున్నారు.

**రాష్ట్రంలో తొలి గిరి ప్రదక్షణ ఆలయంగా రికార్డు..**

అరుణాచలం గిరి ప్రదక్షణ 14కిలోమీటర్లు ఉండగా, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గిరి ప్రదక్షణ ఐదు కిలోమీటర్లు ఉంటుంది. లక్ష్మీనారసింహుని గిరికి గిరిప్రదక్షిణా విధిని ఏర్పాటు చేయటం ఈ ఆలయానికి మరింత శోభ రానుంది. గిరిప్రదక్షిణలో భక్తుల సంకీర్తనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరయనుంది. అయితే ”గిరి ప్రదక్షిణ”ను ప్రవేశపెట్టిన తెలంగాణలో మొట్టమొదటి ఆలయంగా యాదాద్రి దేవస్థానం నిలవనుంది.

# తల్లిని నడిరోడ్డుపైకి గెంటేసిన కొడుకులు..!



నమస్తే హైదరాబాద్ : ఉన్న ఆస్తిని లాక్కున్న కన్న కొడుకులు.. కనిపెంచిన తల్లిని నడిరోడ్డుపాలు చేశారు. దీంతో ఆ తల్లి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్డు పక్కనే బిక్కుబిక్కుమంటూ గడుపుతోంది. కోడళ్ల మధ్య గొడవల కారణంగా తనను బయటకి పంపించారని, తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు వేడుకుంటోంది. జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో పల్లె వెంకటమ్మకు ముగ్గురూ కొడుకులు ముగ్గురూ కూతుర్లు ఉన్నారు. భర్త చనిపోవడంతో పిల్లలే ప్రాణంగా కాలం వెళ్లదీస్తోంది. తల్లి పేరుతో ఉన్న అస్తులును ముగ్గురు కొడుకులు పల్లె భిక్షం, ఉప్పలయ్య, శివయ్య పంచుకుని వారి పేర్లతో మార్చుకున్నారు. అన్నదమ్ముల మధ్య గొడవల పోటీతత్వంతో తల్లిని ఇంట్లో నుంచి గెంటేశారు. ఎక్కడ ఉండాలో తెలియక ఆ తల్లి వెంకటమ్మ వీధిన పడింది. గత 15 రోజుల నుండి మండల కేంద్రంలోని గౌడ సంఘం కమిటీ హాల్ సమీపంలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బిక్కు బిక్కు మంటూ తల దాచుకుంటోంది. ఆమె దీనస్థితిని చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామస్తులు దయ తలచి రోజుకు ఒక్క పూట భోజనం అందిస్తే, ఆ పూట కడుపు నింపుకుంటూ మరో పూట కడుపు మాడ్చుకుంటోంది. వృద్ధురాలి పరిస్థితిని గమనించిన గ్రామ కుల పెద్దలు ఆమె కొడుకులను మందలించి ఇంటికి పంపించే ప్రయత్నం చేశారు. అయినా కుల పెద్దల మాటలను పట్టించుకోని కొడుకులు నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడంతో చేసేదీలేక వెనుదిరిగి వెళ్ళారు. తల్లిని తీసుకువెళ్లేందుకు కూతుళ్లు సైతం నిరాకరించారు. ఆస్తులు తీసుకున్న కొడుకులే తల్లిని సాకాలంటూ కూతుర్లు ముగ్గురు తేల్చి చెబుతున్నారు. దీంతో తన ఆస్తిని తన ఇల్లును తీసుకుని తనకు ఏం లేకుండా చేసి రోడ్డుపై వదిలేశారంటూ ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. గ్రామ కుల పెద్ద శ్రీశైలం డబ్బులు తీసుకుని కాలయాపన చేస్తున్నాడని ఆ తల్లి ఆరోపించింది. తన భూమిని తనకు ఇప్పించాలని, తనను ఎవరు చూసుకుంటే వాళ్లకే తదనంతరం ఆస్తి తీసుకోవాలని కోరుతోంది తల్లి పల్లె వెంకటమ్మ. ఇదిలావుంటే, ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఎస్సై బండి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంకటమ్మ కొడుకులను, కూతుళ్లను పిలిపించి మందలించారు. కొంత మారినట్లు కనిపించినా, కొద్దిరోజులకే యధావిధిగా వృద్ధురాలిని కమిటీ హాల్‌లోనే వదిలేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.

# రైతుల కోసం వినూత్న ఆవిష్కరణ



నమస్తే హైదరాబాద్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని గుర్తించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఏదైనా వినూత్న ఆలోచనలు, కొత్త ఆవిష్కరణ, ఉత్పత్తులకు సంబంధించి పేటెంట్ హక్కు లభిస్తుంది. పాఠశాల విద్యార్థినిగా ఉన్నప్పుడు రూపొందించిన ఓ ప్రాజెక్టుకు పేటెంట్ హక్కు లభించింది. అది కూడా చిన్న వయసులోనే తన చుట్టూ ఉన్న పరిస్థితులకు సంబంధించిన కొత్త ఆవిష్కరణకు పేటెంట్ సొంతం అయ్యింది. పేటెంట్ హక్కు లభించిన కొత్త ఆవిష్కరణ ఏంటి..? ఎవరికి లభించిందో తెలుసుకుందాం..యాదాద్రి జిల్లా బీబీనగర్‌కు చెందిన పరుశురాములు కవిత దంపతులది నిరుపేద కుటుంబం. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తూ తమ కూతురు శ్రావణిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివించాడు. మొదటి నుంచి శ్రావణి.. ఆటపాటల్లో చురుకుగా ఉండేది. శ్రావణి తొమ్మిదో తరగతి చదివే సమయంలో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారు. వినూత్నమైన ప్రాజెక్ట్ ను తయారు చేయాలని శ్రావణికి టీచర్స్ సూచించారు. దీంతో తన తండ్రితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వృద్ధులు రాత్రివేళల్లో నడిచేటప్పుడు, పంట పొలాల్లో తిరిగేటప్పుడు పాముకాటుకు గురై ప్రాణాలు పోగొట్టుకోవడం కళ్ళారా చూసిన శ్రావణిని చలించిపోయేది. రైతుల ప్రాణాలను రక్షించేందుకు చేతి కర్ర యంత్రాన్ని రూపొందించింది.

**రైతుల ప్రాణాలను రక్షించే చేతి కర్ర యంత్రం..**

శ్రావణి రూపొందించిన యంత్ర పరికరం అడుగు భాగంలో ఒక వైబ్రేటర్, దానిపైన బజర్, టార్చ్ లైట్, మధ్యలో బ్యాటరీని అమర్చుతారు. దీన్ని పట్టుకుని అడుగులు వేసినప్పుడు వైబ్రేటర్ ఆన్ అవుతుంది. కర్ర పెట్టిన స్థలం నుంచి రెండు మీటర్ల విస్తీర్ణంలో ప్రకంపనలు వస్తాయి. ఆ ప్రకంపనలకు పాములు, ఇతర విష పురుగులు దూరంగా వెళ్లిపోతాయి. దీనికి అమర్చిన బజర్ సౌండ్‌తో పంట పొలాల్లోకి వచ్చిన అడవి పందులు, పిట్టలు పారిపోతాయి. యంత్ర పరికరం రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.

**వైజ్ఞానిక ప్రదర్శనల్లో సత్తా చాటిన శ్రావణి%ా**

%విద్యార్థినిగా శ్రావణి ఆవిష్కరించిన చేతి కర్ర యంత్రం జిల్లా, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని సత్తా చాటింది. 2019లో నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీల్లో ఆరో స్థానం దక్కించుకుంది. అంతేకాకుండా రాష్ట్రపతి భవన్, జపాన్ లో నిర్వహించిన ప్రదర్శనలకు ఎంపికైంది. శ్రావణి ప్రస్తుతం బీహార్ లోని పాట్నా ఐఐటీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది.

# సినిమా



## ఈ అమ్మాయి ఇప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్..



పై ఫొటోలో క్యూట్ గా కనిపిస్తోన్న అమ్మాయి ఎవరో తెలుసా? రెగ్యులర్ గా సినిమాలు చూసే వారు పోలికలు చూసి ఆమె ఎవరో గుర్తు పట్టవచ్చు. ఈ అమ్మడికి సినిమా ఇండస్ట్రీలో ప్రత్యేక స్థాన ముంది. 2007లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికీ చేతి నిండా సినిమాలతో బిజిబిజీగా ఉంటోంది. మరీ ముఖ్యంగా పెళ్లైన తర్వాత ఈ అమ్మడికి క్రేజ్ బాగా పెరిగిపోయింది. గతంలోలా గ్లామరస్ రోల్స్ కాకుండా కథా నేపథ్యమున్న చిత్రాలే ఎక్కువగా చేస్తోంది అందాల తార. అందులోనూ లేడీ ఓరియంటెడ్ సినిమాలకు పెద్ద పీట వేస్తోంది. ఇటీవలే పోలీసాఫీసర్ గానూ అదరగొట్టింది. ఈ క్యూటీ మరెవరో కాదుఇటీవలే సత్య భామ సినిమాతో మన ముందుకు వచ్చిన చందమామ కాజల్ అగర్వాల్. ఈ ఫొటో తన చిన్నప్పటిది. ఇందులో క్యూట్ స్మైల్ తో ఎందో అందంగా కనిపించింది కాజల్ అగర్వాల్.ఇక సినిమాల విషయానికి వస్తే.. గతేడాది మొత్తం 3 సినిమాల్లో నటించింది కాజల్. ఘోస్ట్, కరుంగాపియం (తెలుగులో కార్తీక), భగవంత్ కేసరి వంటి సినిమాల్లో కాజల్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఇక ఈ ఏడాది మరింత ఫుల్ జోష్ లో ఉందీ పంచదార బొమ్మ. ఇప్పటికే ఏసీపీ సత్యభామగా ఆడియెన్స్ ను మెప్పించింది. ప్రస్తుతం ఆమె చేతిలో కమల్ హాసన్-శంకర్ ల క్రేజీ ప్రాజెక్టు ఇండియన్ 2 (భారతీయుడు 2) ఉంది. త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలోనూ కాజల్ అగర్వాల్ ఓ కీలక పాత్రలో కనిపించనుంది. త్వరలోనే దీనికి సంబంధించి పూర్తి అప్ డేట్స్ రానున్నాయి.

## టాల్కమ్ పౌడర్‌తో పొంచివున్న ప్రాణాంతక క్యాన్సర్ ప్రమాదం..



పిల్లలను వేడి, చెమట నుండి రక్షించడానికి చాలా మంది తల్లులు తమ పిల్లలకు స్నానం చేయించిన వెంటనే ఒంటినిండా టాల్కమ్ పౌడర్‌ను పూస్తారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఫ్రెష్‌గా ఉంటారు. అయితే టాల్కమ్ పౌడర్ వంటి సౌందర్య ఉత్పత్తులు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని పరిశోధనలో వెల్లడైంది. ఇందులో ఆస్బెస్టాస్ అనే మూలకం ఉన్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ఇది క్యాన్సర్ సంబంధిత వ్యాధులను పెంచుతుంది. పిల్లలకు హానికరం. కాబట్టి, టాల్కమ్ పౌడర్ వినియోగంపై నిపుణులు ఏం చెబుతున్నారు.?ఈ టాల్కం పౌడర్ మీ పిల్లలకు ఎలా హాని కలిగిస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..పౌడర్‌లో టాల్క్ అనే మూలకాన్ని కలిగి ఉంటాయి. ఇది భూమి నుండి సేకరించిన ఖనిజం. ఇది తేమను గ్రహించడానికి, ఘర్షణను తగ్గించడానికి ఉపయోగించబడుతుంది. కాబట్టి కాస్మెటిక్ కంపెనీలు దీనిని బేబీ పౌడర్, ఐషాడో, ఇతర వస్తువులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. అదేవిధంగా, ఆస్బెస్టాస్ టాల్కమ్ పౌడర్‌లో కూడా కనిపిస్తుంది. ఇది టాల్క్ లాగా భూమి నుండి సేకరించబడుతుంది. ఈ ఆస్బెస్టాస్‌ను శరీరంలోకి పీల్చుకుంటే, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల ఇలాంటి కాస్మెటిక్ ఉత్పత్తులను వాడకుండా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. టాల్కమ్ పౌడర్‌లో క్యాన్సర్ కారకాలు ఉండవచ్చు. క్యాన్సర్‌పై పరిశోధన చేస్తున్నప్పుడు, టాల్కమ్ పౌడర్‌ను క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థాలుగా చేర్చారు. టాల్క్ కొన్ని కణాలు అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఇది కాకుండా, పిల్లలు టాల్కమ్ పౌడర్ కణాలను పీల్చినట్లయితే అప్పుడు ఊపిరితిత్తులు, శ్వాసకోశ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు.అయితే, టాల్కమ్ పౌడర్, క్యాన్సర్ మధ్య సంబంధం వందశాతం స్పష్టంగా లేదని, అయితే దీనికి దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు.. మీరు కూడా పిల్లలకు టాల్కమ్ పౌడర్ వేయాలనుకుంటే, వైద్యుల సలహా మేరకు నాన్-కాస్మెటిక్ పౌడర్ వాడండి.

## స్పైసీ ఫుడ్ తింటే షెడ్డుకెళ్తారు జాగ్రత్త..



చాలామంది ఇష్టమైన ఆహారం తినాలని కోరుకుంటారు.. కొందరు మామూలు ఆహారం తింటే.. మరికొందరు స్పెషల్ గా స్పైసీగా తినేందుకు ఇష్టపడుతుంటారు.. ముఖ్యంగా బయట లభించే స్పైసీ ఫుడ్ ను ఇష్టంగా తింటుంటారు.. అయితే.. స్పైసీ రుచి కొన్ని సార్లు ఆరోగ్యానికి విషంలా మారుతుందని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. ఒకవేళ చాలా కారంగా ఉండే ఆహారాన్ని తినాలనుకుంటే, ఇక్కడ పేర్కొన్న సమస్యలు.. సంకేతాలను విస్మరించడం తప్పు అని హెచ్చరిస్తున్నారు..వాస్తవానికి భారతీయ ఆహారంలో మసాలా దినుసులకు ప్రత్యేక స్థానం ఉంది. కానీ ఎక్కువ స్పైసీ ఫుడ్ తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది.. మీరు దీనిని లైట్ గా తీసుకున్నా.. కొన్ని స్పైసీ ఫుడ్ ను విషంలా నిషేధం విధించిన సందర్భాలున్నాయి.. ఇది వింతగా అనిపించవచ్చు.. కానీ నిజం. జనాదరణ పొందిన కొరియన్ నూడుల్స్‌ను నిషేధించాల్సి వచ్చింది. డానిష్ కంపెనీ సమ్యాంగ్ తయారు చేసిన నూడుల్స్ ను ప్రాణాంతకమంటూ నిషేధం విధించారు. నిజానికి, మిరపకాయలో ఉండే క్యాప్సైసిన్ అనే మూలకం మనకు కారంగా అనిపించేలా చేస్తుంది. ఈ మూలకం పరిమాణం ఎంత ఎక్కువగా ఉంటే, మిరపకాయ అంత కారంగా ఉంటుంది. అదే సమయంలో, ఈ క్యాప్సైసిన్ శరీరానికి హానిని కూడా కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఎక్కువ కారంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే శరీరంలో కనిపించే ఈ లక్షణాలను విస్మరించవద్దు.. ఈ నిర్లక్ష్యం ఒక్కోసారి ప్రాణం కూడా తీస్తుంది..స్పైసీ ఫుడ్ తినడం వల్ల కనిపించే ఈ లక్షణాలను విస్మరించవద్దు..

శ్వాస ఆడకపోవుట, తీవ్ర జ్వరం, అపస్మారక స్థితి, మూర్ఛ.. లాంటివి కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది..

కారంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల కలిగే నష్టాలు

మీరు చాలా కారంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే, క్యాప్సైసిన్ జీర్ణవ్యవస్థను చికాకుపెడుతుంది. ఇది కడుపు చికాకు, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది. సాధారణంగా ఈ సమస్యలు కొంత సమయం తర్వాత నయమవుతాయి.. కానీ కొన్ని సందర్భాల్లో అవి తీవ్రమైన రూపాన్ని కూడా తీసుకుంటాయి.

ఈ వ్యక్తులు చాలా స్పైసీ ఫుడ్ తినకూడదు..

చాలా కారంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు, వృద్ధులకు ఇవ్వకూడదు.. అంతేకాకుండా ఇప్పటికే కడుపు సమస్యలు ఉన్నవారికి ముఖ్యంగా ప్రమాదకరం.
అదనంగా, క్యాప్సైసిన్‌కు అత్యంత సున్నితంగా ఉండే వ్యక్తులు కూడా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

ఎటువంటి హాని లేకుండా మసాలా ఆహారాన్ని ఆస్వాదించండి..

మీరు హాయిగా తినగలిగేంత స్పైసీ ఫుడ్ మాత్రమే తినండి.
కారంగా ఉండే ఆహారంతో పెరుగు లేదా పాలు తీసుకోండి. క్యాప్సైసిన్ కొవ్వులో కరిగేది, కాబట్టి పాలు లేదా పెరుగు దాని ప్రభావాన్ని తగ్గిస్తుంది.
మీ కడుపులో మంటగా ఉంటే, చల్లటి నీటిని తాగడం వల్ల ఉపశమనం పొందవచ్చు.
స్పైసీ ఫుడ్.. ఆరోగ్యానికి హానికరమైనది .. కావున మీ పరిమితులను గుర్తుంచుకోండి.

## అదరగొట్టిన అమ్మాయిలు..



భారత అమ్మాయిలు అదరగొట్టారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా 143 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌తో 1-0తో భారత జట్టు ఆధిక్యంలో ని లిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ స్మృతి మంధాన సెంచరీ సహాయంతో 265 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పర్యాటక దక్షిణాఫ్రికా జట్టు భారత బౌలర్ల ధాటికి కుప్పకూలింది. 37.4 ఓవర్లలో కేవలం 122 పరుగులకు ఆలౌటైంది. టీమ్ ఇండియా తరఫున తొలి వన్డే మ్యాచ్ ఆడిన లెగ్ స్పిన్నర్ ఆశా శోభన అత్యధికంగా 4 వికెట్లు తీసి మెరిసింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టుకు శుభారంభం లభించలేదు. జట్టు స్కోరు 15 పరుగుల వద్ద ఓపెనర్ షఫాలీ వర్మ (7 పరుగులు) వికెట్ కోల్పోయింది. అనంతరం దయాళన్ హేమలత కూడా 12 పరుగులకే పెవిలియన్ చేరింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా 10 పరుగులకే ఔటయ్యింది. జెమీమా, రిచా ఘోష్ తక్కువ పరుగులకే వెనుదిరిగారు. అయితే స్మృతి మంధాన మాత్రం ఒంటరి పోరాటం చేసింది. సఫారీ బౌలర్లను చితక బాదుతూ సెంచరీ కొట్టింది. దీంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 265 పరుగులు చేసింది.266 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా జట్టు కూడా ఆదిలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలి ఓవర్ లోనే కెప్టెన్ లారా వోల్వార్డ్ ను రేణుక క్లీన్ బౌల్డ్ చేసింది. 33 పరుగులకు చేరుకునే సమయానికి జట్టు 3 ముఖ్యమైన వికెట్లు కోల్పోయింది. అనుభవజ్ఞురాలైన మరిజన్నే కప్ 24 పరుగులు చేయడం ద్వారా జట్టు ఇన్నింగ్స్‌కు కొంత బలం చేకూర్చింది. అయితే ఈ వికెట్ పతనం తర్వాత ఆఫ్రికా జట్టు కుప్పకూలింది. సినలోవా జఫ్తా 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..